# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 03 జూలై 2024


## తెదేపాలో సిఆర్‌సి సెకండ్ ఇన్నింగ్స్..!

- ఎమ్మెల్సీగా సిఆర్‌సి ఎంపిక..
- మొదటి నుండి తెదేపాలో సిఆర్‌సికి పెద్దపీటే..
- ఇరిగేషన్ రంగంపై సిఆర్‌సికి మంచి పట్టు
- సిఆర్‌సి ఎంపిక వెనుక బాబు వ్యూహమేమిటి..?



( అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త )

విద్యాధికుడు, అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన, మంచి వాక్ చాతుర్యం కలిగిన సి.రామచంద్రయ్య తన రాజకీయ ప్రయాణంలో తెలుగుదేశం పార్టీలో సెకండ్ ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. శాసనమండలిలో ఖాళీ అయ్యిన ఎమ్మెల్యేల కోటా నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి.రామచంద్రయ్యను చంద్రబాబు ఎంపిక చేయడం వెనుక బాబు వ్యూహమేమిటని రాజకీయంగా ప్రస్తుతం చర్చ నడుస్తోంది. బలిజ సామాజిక వర్గానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ అయ్యిన సి.రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో పార్టీలోకి వచ్చారు. పార్టీలోకి వచ్చినప్పటి నుండి సి.రామచంద్రయ్యకు తెదేపా అధిష్ఠానం ప్రత్యేక స్థానం కల్పించి ఉన్నత పదవులు కట్టబెడుతూ రావడం విశేషం. 1985లో కడప అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యే ఎన్నికవ్వడం, ఆయనలోని మేధస్సును గ్రహించి 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు విపక్ష నేతగా సి.రామచంద్రయ్య సమస్యలపై ముఖ్యంగా ఇరిగేషన్ రంగ సమస్యలపై తన గొంతును గట్టిగా వినిపించడంతో రెండుమార్లు వరుసగా రాజ్యసభకు కూడా తెదేపా పంపించడం జరిగింది. అయితే 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించడంతో సైద్ధాంతిక పరమైన సమస్య పేరుతో తెదేపాకు రాజీనామా ఇచ్చి ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీలో కీలకమైన నేతగా వ్యవహరించారు. ఆ తరువాత ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కావడం, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ మంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో సిఆర్‌సి పనిచేయడం జరిగింది. 2018లో తిరిగి వైసిపి తీర్థం తీసుకొని 2021లో ఎమ్మెల్సీగా ఎన్నికైనా ఆ పార్టీలో ఇమడలేక ఎన్నికలకు ముందుగానే రాజకీయబిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలోకి తిరిగి రావడం, తాను రాజీనామా చేసిన ఎమ్మెల్సీ స్థానానికే తిరిగి తెదేపా తరపున పోటీ చేసేందుకు ఎంపికవ్వడం ఆయన రాజకీయ చాతుర్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రస్తుతం అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి మంచి బలం ఉండడంతో సిఆర్‌సి ఎమ్మెల్యేల కోటా క్రింద ఎమ్మెల్సీగా ఎంపికవ్వడం లాంఛనప్రాయమేనని చెప్పవచ్చు. సిఆర్‌సిని తిరిగి ఎమ్మెల్సీగా ఎంపిక చేసేందుకు చంద్రబాబు నిర్ణయించడం వెనుక జరుగుతున్న రాజకీయ చర్చలు విభిన్న కోణాల్లో రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తుండడం విశేషం. శాసనమండలిలో విపక్ష వైసిపి కంటే బలం తక్కువగా ఉన్న ఎన్డీఏ కూటమికి ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడగలిగిన సిఆర్‌సి లాంటి నేత అవసరమని, తెదేపాలోకి రావడం వల్ల ఎమ్మెల్సీగా అనర్హతకు గురైన సిఆర్‌సికి న్యాయం చేసినట్టు అవుతుందని, అంతేకాకుండా బలిజ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్టుగానే కాకుండా, ప్రస్తుతం ఆర్థిక సంక్షభంలో ఉన్న రాష్ట్రానికి చార్టెడ్ అకౌంటెంట్, మంచి మేధస్సు కలిగిన సిఆర్‌సి సేవలు ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కేందుకు ఎంతో అవసరమని కూడా చంద్రబాబు భావించడం వల్లే ఎమ్మెల్సీగా సి.రామచంద్రయ్య అనూహ్యంగా ఎంపికైనట్టు సమాచారం. అంతకు మించి సిఆర్‌సికి కడప జిల్లాలోనే కాకుండా, అన్నమయ్య జిల్లాలోని బలిజ సామాజిక వర్గ నేతలు అనేకమందితో సాన్నిహిత్యం కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఎంపికలో కలిసి వచ్చేందుకు కారణమైందని సమాచారం. కారణాలు ఏమైనా టిడిపిలో సెకండ్ ఇన్నింగ్స్ మొదలెత్తనున్న సిఆర్‌సి సేవలను ఆర్థిక, ఇరిగేషన్ పరంగా రాష్ట్రాభివృద్ధికి అవసరమయ్యే రీతిలో ఉపయోగించుకునే దిశగా చంద్రబాబు వ్యూహరచన చేసినట్టుగా తెలుస్తోంది.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు అవినీతిపై ఆగ్రహం



ప్రొద్దుటూరు క్రైం, జులై 2, ప్రభాతవార్త:

ప్రజల నుంచి లంచాలు తీసుకుంటే అంగీకరించేది లేదని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు ప్రజల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఆయన కార్యాలయాన్ని సందర్శించి అధికారులను హెచ్చరించారు.

## నిరుపయోగంగా సంపద తయారీ కేంద్రాలు





ఖాజీపేట, జూలై 02, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యంతో పాటు పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే బృహత్తర లక్ష్యంతో నిర్మించిన సంపద తయారీ కేంద్రాలె నిర్లక్ష్యానికి గురయ్యాయి. పాలకుల చేతగాని తనానికి నిలువెత్తు సాక్ష్యాలుగా మారాయి. నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. అసాంఘీక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. సంపద తయారీ లేక భవణాలు కాస్తా అవసాన దశకు చేరుకునే పరిస్థితులు దాపురించారు. ఖాజీపేట మండలంలో 17సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన సంపద తయారీ కేంద్రాలన్ని గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పటికైన ఈ సంపద తయారీ కేంద్రాలపై అధికారులు దృష్టి సారిస్తే సంపద సృష్టి కేంద్రాలుగా విలసిల్లనున్నాయి. సంపత తయారీ కేంద్రాల్లో పంచాయతీల పరిధిలోని సంపద తయారీ కేంద్రాలపై అధికారులు, పంచాయతీ సిబ్బంది ఏ మాత్రం శ్రద్ధ కనబరచకపోవడంతో భవణాలు నిరూపయోగంగా మారాయి. వాస్తవానికి గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను రిక్షాల ద్వారా సంపద తయారీ కేంద్రాలకు తరలించాలి. సేకరించిన తడి చెత్తను అక్కడి ప్రత్యేక తొట్లలో నింపి అందులో వానపాములు వదిలి దానిని వర్మి కంపోస్టుగా మార్చి తిరిగి దానికి రైతులకు విక్రయించాలి. ఇందుకోసం ప్రతి సంపద తయారీ కేంద్రంలో కొంతమంది సిబ్బందిని నియమించారు కూడ. అయితే నిర్వహణ ఖర్చులతో పాటు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సంపద తయారీ ప్రక్రియకు పూర్తిగా మంగళం పాడేశారు.

పర్యవేక్షణ కరువు: సంపద తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అవి నిరూపయోగంగా మారాయి. చాలా వరకు సంపద తరాయీ కేంద్రాలు స్థానికులకు వసతి భవణాలుగా ఉపయోగపడుతున్నాయి. రావులపల్లె చెరువు కట్ట సమీపంలో నిర్మించిన సంపద తయారీ భవణాలు మాత్రం మందుబాబులకు, అసాంఘీక చర్యలకు నిలయంగా మారాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించి వాటిని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

## కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్ల బదిలీ

కడపకు శివశంకర్, అన్నమయ్యకు శ్రీధర్





కడప, జులై 02, ప్రభాతవార్త, బ్యూరో:

సాధారణ బదిలీలో భాగంగా కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మంగళవారం ఈ మేరకు బదిలీల ఉత్తర్వులు వెలువడ్డాయి. కడప కలెక్టర్‌గా లోతేటి శివశంకర్ అన్నమయ్య కలెక్టర్‌గా చామకురి శ్రీధర్లను నియమించారు. ఈయన బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తూ పధోనతిపై ఇక్కడకు కలెక్టర్‌గా రానున్నారు. కడప కలెక్టర్ బి.ఏ రమారాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిశిక్త్ కిశోర్లను ఇక్కడ నుంచి బదిలీ చేశారు. అన్నమయ్య అభిశిక్త్ కిషోర్ ఎన్నికల ముందు కలెక్టర్‌గా బాద్యతలు తీసుకున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన గిరీశా సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో అబిశిత్ కిషోర్‌ను నియమించారు. ఈయన ఎన్నికల్లో సమర్ధవంతంగా పనిచేశారు. తక్కువ నెలలు పనిచేసినప్పటికి విధి నిర్వాహనలో ముక్కు సూటిగా వ్యహరించారు. అధికార మార్పిడి జరగడంతో బదిలీ అనివార్యమయింది.

## టీడీపీ నుంచి వంద మంది బీజేపీలో చేరిక



కడప కార్పొరేషన్, జులై 2, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ పాలనలో జరుగుతున్న దేశ అభివృద్ధికి జరుగుతున్న అభివృద్ధి చూసి స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం సంతోషకరమని బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కడప బీజేపీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాలనీ, చలమారెడ్డిపల్లెకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వంద మందికి ఎపైగా బీజేపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు వేసి బీజేపీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చలపతి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌నాయుడు, బీజేపీ బీజేవైఎం నాయకులు శ్రీరంగప్రసాద్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి





బద్వేలు అర్బన్, జూలై 2, ప్రభాతవార్త :

శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం నవమ వార్షి బ్రహోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఎమ్మెల్సీ గోవిందరెడ్డితో పాటు కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, వైస్ చైర్మన్‌గోపాల స్వామి, మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి తోపాటు పలువురు నాయలకులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, శివారెడ్డి, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, బండారు సురేష్‌బాబు, హరి, పెంచలయ్యతో పాటు పలువురు కమిటి సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## 10న తలనీలాల వేలం పాట

పెండ్లిమర్రి, జులై 2, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం గ్రామ సమీపంలో కొండపై వెలసిన శ్రీ కొండ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన భక్తాదుల ద్వారా వచ్చే తల నీలాలు వసూలు చేసుకొని అమ్ముకునే హక్కుకు గాను ఈనెల 10న ఉదయం 10 గంటలకు దేవస్థానం వద్ద వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మా రుతీ ప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా తలనీలాలు సేకరణకు డిపాజిట్ రూ.30వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

## పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితాపై విచారణ

దువ్వూరు, జూలై 02, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ యోజన లబ్దిదారుల జాబితాపై మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు. మండలంలో ఉన్న లబ్దిదారుల్లో 5శాతం రైతుల జాబితాను విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ పథకంలో భాగంగా రైతులకు తమ వంతు సహాయంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 6వేల చొప్పున ఖతాలో జమ చేస్తుంది. ఈ లబ్ది పొందుతున్న వారంత నిజమైన రైతులా అర్హత లేని వారు ఎవరైన లబ్దిపొందుతున్నారనే దానిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేస్తుంది. అందులో భాగంగా పీఎం కిసాన్ పథకం లబ్దిదారుల జాబితాను పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తం లబ్దిదారుల్లో 5శాతం మంది వివరాలను ఆరా తీసి వాటి యొక్క రైతుల పేర్లను బ్యాంక్ ఖాతాలను పరిశీలిన చేయవలసిందిగా రైతుసేవా కేంద్రాలకు పంపారు. లబ్దిదారులు భౌతికంగా ఉన్నారా లేదా అనర్హులు ఏమైన లబ్దిపొందుతున్నారా అనే వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా రైతు యొక్క ఫోటోను తీసి పీఎం కిసాన్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. మండలంలో 15రైతు సేవా కేంద్రాలకు గాను 550 మంది రైతుల జాబితాను కేంద్ర ప్రభుత్వం పంపిందని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఇందులో ముఖ్యంగా పీఎం కిసాన్ సొంత రైతుల ఏమైనా ఆదాయం పన్ను కడుతున్నారా భూమిలేని రైతులకు పథకం వర్తించుచున్నదా ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఉన్నారా అలాగే కుటుంబంలో ఇద్దరు, ముగ్గరికి అందుతుందా , 18 ఏళ్లలోపు వయసున్న వారికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసేవారు, పదవి విరమణ పొందిన వారు ఎవరైనా ఉన్నారా అలాగే భూమి వివరాలు సక్రమంగా లేకపోవడం, రిజిష్టర్ కావడం వంటి అంశాలు ఏమైనా ఉన్నాయాఅని పరిశీలిస్తున్నారు. ఇలా పరిశీలిస్తున్న రైతుల జాబితాలో ఉన్న పేర్లను ప్రతి ఒక్కరి ఫోటో తీసి పంపుతున్నామని, 4,5రోజులు విచారణ పూర్తి చేస్తామన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రతి ఏడాది అర్హుల జాబితాను పరిశీలించేందుకు ఇటువంటి చర్యలు చేపడుతుందని అందులో భాగంగానే లబ్దిదారుల జాబితాపై విచారణ చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాధ్ రెడ్డి తెలిపారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

ముద్దనూరు, జూలై 02, ప్రభాతవార్త:

అన్ని రంగాల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శివారెడ్డి, వెంకటరమణ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి నిలయం నుండి స్వగృహానికి వెళ్తున్నటువంటి వీరు విధ్యార్ధుల పట్ల అంకితభావంతో పనిచేశారని, ఇలాంటి ఉపాధ్యాయులు సమాజానికి చాలా అవసరమని అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు మాట్లాడుతూ వీరు పాఠశాలకు చేసిన సేవలు గుర్తించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విధ్యార్ధులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ రామచంద్రయ్యతో ఊటుకూరు సర్పంచ్ భేటి

రాజంపేట అర్బన్, జూలై 02, ప్రభాతవార్త:



కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ ఎంపీ సీ.రామచంద్రయ్యను రాజంపేట మండలం ఊటుకూరు మన్నేరు లక్ష్మి నరసయ్య మంగళవారం విజయవాడలో కలిశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ కూడ సీఆర్సిని కలిసి సన్మానించారు. అంతే కాకుండా మరో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన ప్రసాద్‌బాబును కూడ కలిసి సన్మానించారు.

ప్రైవేటు పాఠశాల పైకప్పు కూలి

## విద్యార్థులకు గాయాలు

- 8వ తరగతి క్లాస్ రూంలో ఘటన - ఆరుగురు విద్యార్థులకు గాయాలు

- ఘటనపై మంత్రి నారా లోకేష్ ఆరా - స్కూలు యాజమాన్యంపై కేసు నమోదు

కడప క్రైం, జులై 2, ప్రభాతవార్త:

కడప నగరంలోని అక్కాయపల్లెలోని సాయి బాబా హైస్కూల్లో మంగళవారం ప్రమాదం చోటు చేసుకుంది. పాఠశాలలో పైకప్పు పెచ్చులు పడడంతో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సాయిబాబా హైస్కూల్లో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. అక్కాయపల్లెలోని ప్రైవేటు పాఠశాల అయిన సాయిబాబా స్కూల్లో ఘటన చోటు చేసుకోవడం తీవ్రంగా తనను కలచివేసిందని సంబంధిత అధికారులు వెంటనే విద్యార్తులకు మెరుగైన వైద్యంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా స్కూలు నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే మాధవిరెడ్డి కూడా స్పందిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడం ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి అలవాటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఈ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని ఈ విషయమై సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కాగా స్థానిక ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి చెందిన స్కూలు కావడంతో ఆ మేరకు తాలూకా పీఎస్‌లో ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహించి విద్యార్థుల గాయాలకు కారణమైన యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు సంబంధిత సీఐ తెలిపారు.

## చెట్లు నాటిన బిజేపి కన్వీనర్

మైదుకూరు జులై 2, ప్రభాతవార్త :

తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా భారతదేశ ప్రదాని నరేంద్రమోడి పిలుపు మేరకు మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని లింగాలదిన్నె సమీపాన బెంగుళూరు-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గర మంగ్లవారం మైదుకూరు బిజేపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 100 చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్బంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు వారి తల్లి పేరు మీద ఒకచెట్టు నాటవలసినదిగా కో రారు. చెట్టు పకృతి జీవనాధారమని చెట్లు నాటడం వలన చెట్లు వదిలే ఆక్సిజన్ వలన రాష్ట్రమే కాకుండా ప్రపంచంలో ఉండే జీవరాలశులు జబ్బుల బారిన పడ కుండా ఉంటారన్నారు. అలాగే కూటమి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరు చెట్లు నాటే విధంగా సలహా ఇవ్వాలని కొరా రు. ముఖ్య అతిధిగా రాయలసీమ జోనల్ ఇంచార్జి కర్నాటి ఎల్లారెడ్డి,మైదుకూరు మండల అధ్యక్షులు రామకృష్ణా, ఖాజీపేట మండల అధ్యక్షుడు అజయ్‌కిషోర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



గాలివీడు, జులై 2(ప్రభాతవార్త):
ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ పిల్లి నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఈడిగపల్లి, రెడ్డివారిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా పాఠశాల సమయంలో పాఠశాలలోనే తప్పక విధి నిర్వహణలో ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థినులను బాగా చదువుకోవాలని సూచించారు.

### ఆపదలో ఉన్న మహిళలకు
## ఆపన్న హస్తం వన్‌స్టాప్ సెంటర్

కడప లీగల్, జులై 2, ప్రభాతవార్త:
ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్(సఖి)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన నగరంలోని రిమ్స్ ఆవరణలో ఉన్న వన్‌స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీసు సహాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు ఉంటాయన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, ఆసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు, వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చన్నారు. మరిన్ని వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్లు 15100, 181, 1098, 100 నంబర్లను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీమతి అశ్విని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల తనిఖీ



రామాపురం, జులై 2, ప్రభాతవార్త:
మండలంలోని ఆదర్శ పాఠశాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదర్శ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణం, వంట షెడ్, బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల దేవి పాఠశాలలోని పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన సమస్యగా హాస్టల్ ఆవరణలో రాత్రి సమయంలో లైటింగ్ సమస్య ఉందని, వెనక వైపు గుట్ట ప్రాంతం ఉండడం వలన రాత్రి సమయంలో విష పురుగులు ఎక్కువగా వసతి గృహంలోకి వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ద్వారకనాథ్‌రెడ్డి తన సొంత నిధులతో లైటింగ్ కోసం ఫోలు నాటించడం జరిగిందని అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరగా పాఠశాల ఆవరణలో పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయిస్తామని పాఠశాలలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఆయనతో పాటు ఆదర్శ పాఠశాల సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు చిలేకాంపల్లె శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

రామాపురం, జులై 2, ప్రభాతవార్త:



మండలంలోని రాచపల్లి పంచాయతీ మంగళపల్లె వద్ద మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను రామాపురం ఎస్సై బి.ఎల్.ప్రసాద్‌రెడ్డి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి ఆధారాలు, పర్మిట్లు, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## డయేరియా నిర్మూలనకు అవగాహన కలిగి ఉండాలి



రామాపురం, జులై 2, ప్రభాతవార్త:
డయేరియా నిర్మూలతో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా మాతా శిశు సంరక్షణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ అన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ పక్కీరుపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాసం సామూహిక శ్రీమంతాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో గ్రామాల్లో డయేరియా ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పిల్లలు తల్లిదండ్రులకు జులై నెల అంతా నీటిని కాచుకొని తాగాలని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. గర్భవతులకు శ్రీమంతాలు చేయించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని 5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రైమరీ స్కూలు చేర్పించాలని గ్రాడ్యుకేషన్ డే అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్లు సుజాత, పద్మజారాణి, అంగన్‌వాడీ వర్కర్లు, గర్భవతులు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకొన్న ఆశావాహులు

మదనపల్లె, జులై 2 ప్రభాతవార్త :
కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవుల కోసం పలువురు ఆశావహులు ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మదనపల్లె నియోజకవర్గంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ పదవికి పలువురు పోటీ పడుతున్నారు. రాష్ట్రంలోనే టమోటా మార్కెట్‌యార్డు పేరుపొందిన విషయం తెలిసిందే. ఈ ఛైర్మెన్ పదవి కోసం టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించన వ్యక్తికే ఛైర్మెన్ పదవి వరిస్తుందని పలువురు చెబుతున్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్ పదవితో పాటు ప్రధాన ఆలయాలు అయిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి, మడికయ్యలశివాలయం, అయ్యప్పస్వామి ఆలయాల ఛైర్మెన్ పదవులు కూడా పలువురు పోటీలో ఉన్నట్లు తెలుస్తొంది. ఇంకా రాష్ట్ర స్థాయి పదవుల కోసం కూడా పలువురు అధిష్టానం నాయకుల నుంచి ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తొంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీలోని సీనియర్ నాయకులు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను ఆశిస్తున్నారు. మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడంతో కమ్మ, రెడ్డి, బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకొన్నారు. ఎవరికి నామినేటెడ్ పదవి వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది. మార్కెట్‌యార్డు ఛైర్మెన్ పదవి వస్తే ప్రోటోకాల్ ఉంటుందని పలువురు ఆ పదవి కోసం ఎక్కువగా పోటీ పడుతున్నారు.

# పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

కలికిరి, జులై 2, ప్రభాతవార్త:
మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, ప్రజలు సహకరించాలని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ కోరారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చించారు. పంచాయతీలోని గాజులబండ కురవపల్లెలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉంది. గ్రామంలో కొత్తగా బోరు వేయించి పైపులైన్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ గ్రామస్థుడు రెడ్డయ్య గ్రామ సభలో కోరారు. అదే విధంగా బోడిరెడ్డిగారిపల్లెలో కొత్తగా విద్యుత్తు సర్వే ఏర్పాటు చేసి లైన్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు రవీంద్రనాథ్‌రెడ్డి జయకుమార్‌రెడ్డి, మరికొందరు గ్రామసభలో కోరారు. అదే విధంగా పాత హరిజనవాడలో కాలనీలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి లైను బిగించాలని గ్రామస్థులు కోరారు. అదే విధంగా గ్రామాల్లో డయేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి డయేరియా వ్యాధి బారిన ప్రజలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్,



పంచాయతీ కార్యదర్శి గాయత్రి వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, జనీఫా రాణి, మహిళా పోలీసు ద్రాక్షాయని, ఆర్టికల్చర్ అసిస్టెంట్ రోషన్ హారా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, ఏఎన్ఎం, వెంటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి, డిజిటల్ అసిస్టెంట్ బాబయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీదేవి, పంచాయతీ వార్డుమెంబర్లు, ఐసీడీఎస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ సరే.. మిగతా హామీల మాటేమిటి?

వేంపల్లె, జూలై 2, ప్రభాతవార్త :
ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ప్రభుత్వం 65.31లక్షల మందికి రూ.4408 కోట్లు సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు ఇంటి వద్దకే పంపిణీ చేయడం హర్షనీయమని, అయితే హామీలు ఎప్పటి నుండి అమలు చేస్తారన్న విషయమై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. యువగళం కింద నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు, అన్నదాత సుఖీభవ కింద ప్రతి యేటా రైతుకు రూ.20వేలు, వయో పరిమితి కలిగిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టిలకు 50ఏళ్లకే పింఛను హామీలను ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందన్నారు.



## కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలి

వేంపల్లె, జూలై 2, ప్రభాతవార్త :
కార్మికులను రాజకీయాలతో ముడిపెట్టవద్దని, చిరు కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా అన్నారు. మంగళవారం వేంపల్లెలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు ఆహ్వానిస్తామన్నారు. అయితే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, వివిధ ప్రభుత్వ పథకాల్లోని అంగన్వాడీ, ఆశా, హాస్టల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, చిరు కార్మికులను తొలగించి, తమ వాళ్లను నియమిస్తామనడం శోచనీయమని అన్నారు. అలాంటి ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. ఏ ప్రభుత్వం వచ్చినా కార్మికుల హక్కులు కాలరాయడమే పనిగా పెట్టుకు



న్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరి ఉండదని, సీఎం చంద్రబాబు మాటలు కిందిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయులు, లింగన్న, మద్దిలేటి పాల్గొన్నారు.

## హిందువులకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

వేంపల్లె, జూలై 2, ప్రభాతవార్త :
పార్లమెంటులో హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు మంగళవారం వేంపల్లెలో భాజపా నాయకులు అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. నేటిమొక్కలు రేపటి వృక్షాలై భావితరాలకు బాసటగా నిలుస్తాయని చెప్పారు. నిన్నటి రోజున పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ హిందువులను ఉద్దేశించి మాట్లాడిన మాటలు శోచనీయం అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని రాహుల్‌గాంధీ అనడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని



ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్‌కుమార్, నారా చరణ్‌రాయల్, నారాయణ, నాగపవన్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మైనారిటీ యువత తిరుమల పాదయాత్ర ప్రారంభం

పీలేరు, జూలై 02 ప్రభాతవార్త:
టిడిపి ఎమ్మెల్యేగా కిషోర్‌కుమార్‌రెడ్డి విజయంపై తెదేపా మైనారిటీ యువత తిరుమల పాదయాత్రను మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ ఆధ్వర్యంలో మైనారిటీ యువత పీలేరు నుంచి తిరుమలకు పాదయాత్ర మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మత సామరస్యానికి ప్రతీకగా మారిన ఈయాత్రను రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తెదేపా అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటపల్లె బాబురెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి 25వేల ఓట్లు మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో రెండు దశాబ్దాల తరువాత పీలేరు ప్రాంతంలో తెదేపా గెలుపొందింది. ఈ విజయం సందర్భంగా నల్లారి రియాజ్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది తిరుమలకు పాదయాత్రగా వెళ్లి తమ మొక్కును తీర్చుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఇది మత సామరస్యాన్ని పెంపొందిం చేందుకు ఎంతో దోహదపడుతుంది. ఈయాత్ర మతాల మధ్య స్నేహం అర్థం సామరస్యాన్ని పెంపొందించడంలో సమాజంలో సాంత్వన కలిగించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని కోటపల్లె బాబురెడ్డి అభినందించారు. ఈ పాదయాత్రకు పట్టణంలోని పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తె



లిపిన పట్టణ ప్రముఖులు తెదేపా బీసీ సాధికార కమిటీ కార్యదర్శి పురం రామమూర్తి, మాజీ తెదేపా మండల అధ్యక్షులు అమర్నాథరెడ్డి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, కోటపల్లె శ్రీనాథరెడ్డి, రామకష్టారెడ్డి నరేష్‌రెడ్డి, ఎమ్మార్పీయస్ ఎంఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, విజయకుమార్ పాదయాత్రలో పాల్గొని పట్టణం శివారు ప్రాంతం వరకు పాదయాత్ర చేసి సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో పీలేరుమాజీ ఉప సర్పంచి మహమ్మద్‌ఫీర్, పట్టణ తెలుగుయువత నాయకులు ఫైరోజ్ సలీం బాష, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ఖాజా, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్, షఫీ, షౌకత్, సాయి, పండు, సమీర్, ఉస్మాన్, సాదిక్, మస్తాన్ ఎమ్మార్పీయస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆండ్రాయిడ్ ఫోన్లు వల్ల లాభ నష్టాలు

పీలేరు, జూలై 02 ప్రభాతవార్త:
పట్టణంలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సుదర్శన్, నవీన్, కిషోర్, శివప్రసాద్, ప్రదీప్‌కుమార్, జగదీష్, సాయికిరన్ అనే విద్యార్థులు తమ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా ఆండ్రాయిడ్ ఫోన్లు వల్ల కలిగే లాభాలు మరియు నష్టాలు గురించి వాటిని ఎంత మేరకు వాడాలి, ఎంతవరకు నిర్మూలించాలి అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులు అదేవిధంగా అక్కడున్న పాఠశాలను సందర్శించి పిల్లలకి ఫోన్లు ఏవిధంగా వినియోగించుకోవాలి అని వివరించారు వేము కళాశాల విద్యార్థులు అదేవిధంగా చేతులు శుభ్రం చేసుకోవాలి మరియు దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించి, నిర్వహించిన వేము ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కె.చంద్రశేఖర్‌నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కిలారి, ఎలక్ట్రికల్ హెచ్ఓడీ హేమశేఖర్‌లకు అభినందనలు తెలియజేశారు.



## డిగ్రీ ప్రవేశాలకు ఉచిత హెల్ప్ డెస్క్

మైదుకూరు జులై 2, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరబోయే విద్యార్థులకు ఉచితంగా నమోదు, వివిధ రకాలైన కోర్సులపట్ల అవగాహన కలిగించడానికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి తెలియజేశారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మంగ్లవారం నుండి డిగ్రీ ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభించామని కావునా మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి డిగ్రీ చేరబోయెటటువంటి విద్యార్థిని/విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ రిజిస్ట్రేషన్ చేయడమే కాక వివిధ రకాల కోర్సుల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగించడానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఎర్పాటు చేశామని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రవేశరుసుము ఎస్సీ,ఎస్టీ కేటగిరికి రూ,200,బీసీ కేటగిరికి రూ,300, ఓసి కేటగిరి వారికి రూ, 400ల రిజిస్ట్రేషన్ పీజును ఆన్లైన్ ద్వారా కట్టిన తర్వాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు వినియోగించుకొవలసినదిగా తెలియజేశారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బిఎస్సి, బాటనీ, బిఎస్సీ జువాలజీ, బీఎస్సీ కంప్యూటర్ అప్లికేషన్లు మరియు బిఎ హిస్టరీ గ్రూపు లలో ప్రవేశం పొందవచ్చునని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈనెల 10వ తేది వరకు అవకాశం ఉన్నదని తర్వాత 11వతేది నుండి 15వ తేది వరకు వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవచ్చునని సెలక్ట్ అయినటువంటి విద్యార్థులు ఆయా కళాశాలలొ 20వ తేది నుండి తరగతులకు హాజరుకావలసి ఉంటుందని తెలియజేశారు.

## విద్యాసంస్థలు బంద్‌ను జయప్రదం చేయండి

మదనపల్లె, జులై 2 ప్రభాతవార్త :



దేశ వ్యాప్తంగా ఈనెల 4న చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలన్నారు. లీక్‌లకు కారణమైన ఎన్‌డిఏ సంస్థను రద్దు చేయాలన్నారు. నీట్ పరీక్ష రద్దు విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో కూడా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. పలు పాఠశాలలు మూసివేసి విద్యను దూరం చేసిందన్నారు. విద్యాసంస్థల బంద్‌లో అన్ని విద్యాసంస్థలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నీట్ పరీక్ష విదానాన్ని రద్దుకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అన్నమయ్యజిల్లా సహాక కార్యదర్శి లూయిసా, కోకన్వీనర్ గంగారాణి, ఉపాధ్యక్షలు వినయ్, సుప్రజ, భరత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన సిడిపిఓ

రామసముద్రం, జులై 2 ప్రభాతవార్త :



మండలంలోని మాలేనత్తం పంచాయితీ అంగన్‌వాడీ కేంద్రంను సిడిపిఓ సుజాత తనిఖీ నిర్వహించారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లుల సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీలో ఐదు మంది పిల్లలు, ప్రీస్కూల్ పిల్లలు 1న4మంది, టిహెచ్ఆర్ పిల్లలు ఇద్దరు, గర్బవతులు, బాలింతలు ఉన్నారు. మాలేనత్తం అంగన్‌వాడీ కేంద్రంలో చింపరపల్లి కేంద్రాలు తనిఖీ చేయడం జరిగింది ఈ సమావేశంలో సర్పంచ్ కొండూరు శ్రీనాథ్‌రెడ్డి, కొండూరు నారాయణరెడ్డి, సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవరోజు రూరల్ మండలంలో పెన్షన్లు పంపిణీ

మదనపల్లె, జులై 2 ప్రభాతవార్త :



ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రూరల్ మండలంలో రెండవ రోజు మంగళవారం చేపట్టారు. ఎంపిడిఓ భానుప్రసాద్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు 24సచివాలయాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. తొలిరోజు 94శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, మిగిలిన పెన్షన్లు రెండవ రోజు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. పెన్షన్‌దారుల ఇంటివద్దకే వెళ్ళి పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పెంచిన పెన్షన్లను ఇండ్లవద్దకే వెళ్ళి పంపిణీ చేశామన్నారు. ప్రతినెలా 1వ తేదిన పెన్షన్లు విధిగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామసముద్రం, జులై 2 ప్రభాతవార్త :



రామసముద్రం మండలం అరికల పంచాయితీ అరికల గ్రామంలో వెలసిన ఎంతో చరిత్ర కలిగిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వమించారు. స్వామివారికి ఆలయ పూజారి ఒక్కంట్లం రాజాస్వామి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ ఆలయ చరిత్ర క్రిష్ణదేవరాయులవారి కాలం నాటిదని తెలిపారు. ఈ ఆలయానికి తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్ర ప్రజలేకాకుండి పలు జిల్లాల నుంచి వచ్చి దర్శనం చేసుకొంటారన్నారు. వచ్చిన భక్తులకు స్వామిదర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాంజులురెడ్డి, నారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎస్‌సి సెల్ రామాంజులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 5న మండల పరిషత్ సాధారణ సమావేశం

మదనపల్లె, జులై 2 ప్రభాతవార్త :
మండల ప్రజాపరిషత్ సాధారణ సమావేశం ఈనెల 5న శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ భానుప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బైక్‌ను ఢీ కొన్న కారు వ్యక్తికి తీవ్రగాయాలు

రామసముద్రం, జులై 2 ప్రభాతవార్త :
మండలంలోని మినికి పంచాయితీ రాగిమాకులపల్లె గ్రామానికి చెందిన క్రిష్ణకుమార్(27) తండ్రి జనార్ధనప్పలు కలసి ద్విచక్రవాహనంపై పనినిమిత్తం మండల కేంద్రానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో నరసాపురం వద్ద బైక్‌ను తప్పించబోయి తరుణంలో కారును ఢీకొన్నాడు. ఈ ఘటనలో గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యంకోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీల సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:



మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీల సమస్యలను వారికి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామాంజినేయులు, గంగయ్య, పెద్ద రంగయ్య, మల్లి యాదవ్, నటరాజ్, సుబ్బారావు, సిద్దయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం..



కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:
జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న నిహార్ స్కిల్ సెంటర్‌లో మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, ఆడిటర్స్ డేని పురస్కరించుకొని ప్రముఖ సీనియర్ వైద్యులు, రాష్ట్ర ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డా.కె.నాగేంద్రప్రసాద్, కడప చార్టెడ్ అకౌంటెంట్ బ్రాంచ్ మాజీ ఛైర్మన్ సికాస మాజీ ఛైర్మన్ ఆడిటర్ ఖాజా హుసేన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రెసిడెంట్ పాలెంపల్లి జయభారత్‌రెడ్డి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిహార్ మల్టీ స్కిల్ మేనేజింగ్ పార్ట్నర్ షేక్ ముజీబ్, డా.స్వర్ణలత, సొసైటీ సభ్యులు సిద్దిక్ అలీ, సయ్యద్ సుల్తాన్, సలావుద్దీన్, నిహార్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా ఇచ్చి తీరాలి



**కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:**
రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు బీహార్ సీఎం నితీష్ కుమార్ లాగా మన సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విబజనతో అన్ని రంగాల్లో వెనకబడిన ఏపీకి ప్రత్యేక హోదా మరియు విభజన హామీల అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ ఛైర్మన్ కోటపాటి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోదీపై ప్రత్యేక హోదా విషయంలో ఒత్తిడి పెంచి రాష్ట్రాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ సుశీల్ కుమార్, షేక్ అమీర్ బాషా, మామిళ్ల బాబు, వెంకట సుబ్బయ్య, మామిళ్ల నరసింహులు, దాసరి శివశంకర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 15 సూత్రాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు పరచాలని వినతి



**కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:**
జిల్లా మరియు నగరంలో దాదాపు 30 శాతం కంటే ఎక్కువ మైనార్టీలు నివసిస్తున్నారని ప్రధాన మంత్రి 15 సూత్రాల ప్రోగ్రాంలో ఉన్నట్టుగా మైనార్టీ జనాభా 25% కన్నా ఎక్కువగా ఉన్న చోట పోలీసు స్టేషన్ హౌస్ అధికారిగా మైనార్టీ వర్గానికి చెందిన వారు ఉండాలని నిబంధనలున్నాయని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. వన్‌టౌన్, టుటౌన్ పీఎస్‌లకు సంబంధించి ఎక్కువగా మైనార్టీ జనాభా నివసిస్తున్న కారణంగా ఈ పీఎస్‌లలో మైనార్టీ వర్గానికి చెందిన అధికారులను స్టేషన్ హౌస్ అధికారులుగా నియమించాలని ఆయన కలెక్టరుకు వినతిపత్రంలో తెలిపారు.

## 4న కలికిరిలో ఎమ్మెల్యేతో సమీక్షా సమావేశం

**కలికిరి, జులై 2, ప్రభాతవార్త:**
కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఆర్టీసీ ఎక్సైజ్ ఇరిగేషన్ ఆర్‌అండ్‌బీ అధికారులు సైతం తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



**కలికిరి, జులై 2, ప్రభాతవార్త:**
కలికిరి జడ్పీహెచ్ ఇందిరమ్మ కాలనీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి పిల్లలకు కిట్లను పంపిణీ చేసి బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతిలో మొదటి, రెండో, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ సంపత్, సహదేవయ్య, వరప్రసాద్‌రెడ్డి, రామాంజమ్మ, అరుంధతి, మంగమ్మ, సరస్వతి, సబిత, ఉషారాణి, అశోక్ నాయక్, ముబారక్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్ర



**తొండూరు, జూలై 2, ప్రభాతవార్త ః**
సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా మంగళవారం తొండూరు మండలంలోని ఇనగలూరు గ్రామం నుండి టీడీపీ నాయకులు పాదయాత్రగా వెళ్లారు. మాజీ ఎంపీటీసీ కదిరి దస్తగిరిరెడ్డి (బాబు) ఆధ్వర్యంలో దాదాపు 30మంది టీడీపీ నాయకులు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలిచినందుకు తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో కదిరి అరుణ, పలవలి సరళ, కొప్పల సునీత, కుడుముల భవాని, పలవలి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గూడ కుడుముల గంగిరెడ్డి, ఓబుళరెడ్డి, పలవలి వెంకటరామిరెడ్డి, కదిరి మధుసూధన్‌రెడ్డి, మూరంరెడ్డి దశవర్ధన్‌రెడ్డి, బాబు, కొప్పల భరత్‌కుమార్‌రెడ్డి, చెన్నూరు ఈశ్వరరెడ్డి, ఆవుల చంద్రశేఖర్, కదిరి రామసుధాకర్‌రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రగా వెళ్లారు.

## విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పులివెందుల రూరల్, జూలై 2, ప్రభాతవార్త ః**



విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి సూచించారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందులలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, విద్యార్థులు ఉండే పరిసరాలను, భోజనశాలను పరిశీలించారు. ఐసీడీఎస్ స్కూల్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలు, గర్భవతులు, బాలింతలకు తప్పకుండా చేరేలా చూడాలన్నారు. పట్టణంలోని అన్ని పాఠశాలలకు అమెనిటీ సెక్రెటరీ, ప్లానింగ్ సెక్రెటరీ, శానిటేషన్ సెక్రెటరీలు వెళ్లి తనిఖీలు చేయాలని తెలిపారు. డయేరియా వ్యాధి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గుంతబజారులోని ఉర్దూ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం





**బద్వేలు అర్బన్, జూలై 2, ప్రభాతవార్త :**
పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం టిటిడి వేద పండితులు ఎ.మనోహరాచార్యులు, శిశ్యబృందం నరసింహకుమార్, హరిక్రిష్ణ, కృష్ణమాచార్యులు, పవన్‌కమార్, దినేష్ క్రిష్ణ, వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించడం జరిగింది. అనతరం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవంలో అడ్వకేట్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం గరుడ వాహన సేవ, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అనంతరం సాయంకాలం స్వామివారిని పుర వీధులలో ఊరేగిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధులలో పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి మంచినీరు వార పోసి, కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీదెళ్ళ వెంకట రమణయ్య, సూరి సుబ్బారావు, కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీష్, అనిత్, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మి, రుక్మిణి , ద్రాక్షాయణి దేవి తో పాటు పలువురు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# పొలాలకు వెళ్లే దారిని మూసివేయడం తగదు

– రైతులకు అన్యాయం జరిగితే సహించం – అధికారులు స్పందించి కంచె తొలగింపచేయాలి – తహసీల్దారుకు ఫిర్యాదు చేసిన రైతు సింగం శ్రీనివాసరెడ్డి





**పులివెందుల, జూలై 2, ప్రభాతవార్త ః**
నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలంలో ఉప్పలూరు గోవిందరెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యంగా పొలాలకు వెళ్లే రైతులకు సంబంధించిన దారిని మూసివేయడం తగదని, వెంటనే కంచె వేసి మూసివేసిన దారిని తెరిపించాలని రావులకొలను గ్రామానికి చెందిన రైతు సింగం శ్రీనివాసరెడ్డి తమసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నకుంటపల్లె నుండి రామగి రికి వెళ్లే దారిని గోవిందరెడ్డి అనే వ్యక్తి రైతులు ఎన్నో ఏళ్లుగా పొలాలకు వెళ్లే దారిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెవేసి మూసివేశా రన్నారని, ఇప్పటికి ఆర్డీవోకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎంతవరకైనా పోరాడుతామని ఆయన అన్నారు. ఇలా రోడ్డును గోవిందరెడ్డి నిర్బంధించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయాన్ని శాంతియుతంగా అక్రమంగా వేసిన కంచెను తొలగించాలన్నారు. ఈ విషయమై పై అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అధికా రులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకూడదని మందలించగా గోవిందరెడ్డి నిర్లక్ష్యంగా సమాదానం ఇచ్చారని, ఇది సహించదగ్గ విషయం కాదన్నారు. గోవిం దరెడ్డికి లోమడ గ్రామంలో సర్వే నంబరు7లో ఉన్న పొలము మునక కింద ప్రభుత్వం డబ్బులు చెల్లించినా కూడా ఆ పొలంలో మళ్లీ సాగు చేయడం ఏ మేరకు న్యాయమో చెప్పాలన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు పిలిపించి నీ భూమి అనడానికి ఏమైనా ఉంటే పత్రాలు చూపించాలని అడిగినా చూపివ్వకపోగా అన్న చెప్పాడు కంచె వేశామని అహంకారంగా బదులిచ్చా రన్నారు. మీరైనా గోవిందరెడ్డిని పిలిపించి ఏ హక్కుతో కంచె వేశాడో అడిగి అలాగే సమస్య ప్రాంతాన్ని పరిశీలించాలన్నారు. అంతేకాకుండా వై.విజయలక్ష్మి అనే మహిలా రైతుకు కూడా కంచె వెనుక భూమి ఉందని, అందుకు పట్టా కూడా కలిగి ఉందని, నా భూమికి దారి చూపించాలని కూడా ఫిర్యాదు చేశారు. వెంటనే పరిశీలించి కంచెను తొలగింపచేయాలని, లేనియెడల తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని తహసీల్దారుకు తెలిపారు. ఇందుకు స్పందిస్తూ త్వరలో న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ



**చిట్వేలి, జులై 2, ప్రభాతవార్త:**
చిట్వేలి మండల పరిధిలోని తుమ్మచెట్లపల్లి పాఠశాలలో విద్యార్థులకు గతంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన మురళీమోహన్ రాజు మంగళవారం నోటు పుస్తకాలతో పాటు విద్యాసామగ్రిని అందించారు. పనిచేసిన పాఠశాలలో ఏటా విద్యా సామగ్రిని పిల్లలకు అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు అన్నారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు హాజరై విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, కాలేషా, హరి, వెంకటరమణ, రాజు తదితరులు హాజరయ్యారు.

## హిందూ ప్రపంచానికి రాహుల్ క్షమాపణ చెప్పాలి

**కడప కార్పొరేషన్, జులై 2, ప్రభాతవార్త:**
యావత్ హిందూ సమాజానికి వ్యతిరేకంగా కించపరిచేలా పార్లమెంటులో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం సరైన విదానం కాదని బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు వంగళ శశిభూషణ్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. హిందువులకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని కోరారు. మంగళవారం కడపలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చలపతి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాలను సీజ్ చేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 02, ప్రభాతవార్త:**
నాసిరకమైన భవనాల్లో పాఠశాలను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పాఠశాలను అధికారులు సీజ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగరంలోని ఎమ్మెల్సీకు చెందిన సాయిబాబా పాఠశాల పై కప్పు కూలి విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమన్నారు. గతంలోనే ఈ పాఠశాల చట్ట విరుద్ధంగా నడుతున్నట్లు ఆరోపణలు కూడ ఉన్నాయని చెప్పారు. అయినప్పటికి అప్పటి అదికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల నేడు విద్యార్థులకు ఈ దుస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నకల సమయంలో కూడ రామచంద్రారెడిన పలువురు అధికారుల సహాయంతో నిబంధనలు తుంగలో తొక్కుతూ దొంగ ఓట్లు సృష్టించి ఎన్నికల్లో అక్రమంగా గెలిచారన్నారు. ఈ విశయమై అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందినా వారు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత రామచంద్రారెడ్డి తన ప్రైవేటు పాఠశాల విశయంలో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండాలంటే సంబంధిం త విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సీజ్ చేసి కేసు నమో దు చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నకిలీ ఓట్ల విశయంలో కూ డ ఎన్నికల అధికారులు సమగ్ర విచారణ జరిపి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ అభ్య ర్థిత్వాన్ని రద్దు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## అవినీతి చేయకూడదని సబ్ రిజిష్ట్రార్‌తో ప్రమాణం చేయించిన ఎమ్మెల్యే వరద

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 02, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై మంగళవారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవినీతి చేయకూడదని ప్రమాణం చేయించుకున్నారు. వివరాల్లోకి వెలితే...స్థానిక ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కార్యాలయానికి ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి చేరుకొని అక్కడ సబ్ రిజిస్ట్రార్ వెంకటరత్న మ్మపై వస్తున్న అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి లం చాలు తీసుకుంటే అంగీకరించనని హెచ్చరించారు. లంచం తీసుకునే వారిని కంట కనిపెట్టేలా ఒక వ్యక్తితో నిఘా పెడతానని తెలిపారు. అవినీతి ప్రోత్స హించి లంచాలు తీసుకుంటే సహించేది లేదని ఆదేశిం చారు. అనంతరం ఆయన సబ్ రిజిస్ట్రార్‌తో ఇకపై అవినీతికి పాల్పడ నని ఆయన ప్రమాణం చేయించారు.

# ప్రమాదపుటంచున పైపు ముక్క

– తొలగించాలని పాదాచారులు, వాహనదారుల మొర..

**రాయచోటి, జులై 2, ప్రభాతవార్త:**



రాయచోటిలోని శివాలయం సర్కిల్లో శివాలయం ఆనుకొని పైపు ముక్క నిట్ట నిలువునా ఉండడంతో చూసి చూడని వాహనదారులు, పాదాచారులు ఎంతో మంది గాయాలపాలవుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ పడినప్పుడు పక్కనే ఆగి ఆలయం పక్కన వెళ్తుండడంతో ఎంతో మందికి గాయాలయ్యాయి. కావునా సంబంధిత అధికారులు పట్టించుకొని ఈ పైపు ముక్కను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## 4న వడ్డెరుల ఆత్మీయ సన్మాన సభ

**కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:**
ఈనెల 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక ఐఎంఏ హాలులో వడ్డెరుల ఆతత్మీయ సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి నారాయణ తెలిపారు. ఈ ఆత్మీయ సభకు ముఖ్య అతిథులుగా వస్తున్న కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి వస్తున్నారన్నారు. కావునా జిల్లాలోని వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, కులస్థులు అందరూ రావాలని వారు కోరారు.

## విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న వైసీపీ ఎమ్మెల్సీ

**కడప వైద్యవిభాగం, జులై 2, ప్రభాతవార్త:**
కడప నగరంలోని సాయిబాబా పాఠశాలలో స్లాబ్ పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థులపై పడడంతో తీవ్ర గాయాలు కావడం బాధాకరమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన ఘటనపై తిరుమలేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి బాధ్యత గల పదవిలో ఉండి నాణ్యత లేని భవనంలో పాఠశాల నడపడం బాధాకరమన్నారు. గత వైసీపీ ప్రభుఉత్వాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా పాఠశాలలో బీఈడీ కళాశాలకు కూడా అనుమతులు తెచ్చుకొని నాణ్యత లేని భవనాలు నడిపి నేడు విద్యార్థుల ప్రాణం మీదకు తీసుకొచ్చారన్నారు. రోడ్డుకు కనీసం దూరం కూడా లేకపోయినా అధికార పలుకుబడితో విద్యాశాఖాధికారులను మభ్యపెట్టి అనుమతులు తెచ్చుకున్నారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డిని అరెస్టు చేసి స్కూలును సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## మండిపల్లె కుటుంభంపై వైసీపీ విషప్రచారం చేయడం మానుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె, జులై 02, ప్రభాతవార్త:**



వైసీపీ నాయకులు మంత్రి మండిపల్లె రామప్రసాదు రెడ్డి కుటుంభంపై చేస్తున్న విషప్రచారాలు మానుకోవాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహిన కార్యదర్శి శంకారపు జయరాం, టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధక వెంకటరామిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలో విలేకర్లతో మాట్లాడుతున్న మండిపల్లె కుటుంభం ప్రజల పక్షపాతిని ప్రజలకు చిన్న హాని కూడ కలిగించని కుటుంభమని అలాంటి కుటుంభంపై వైసీపీ నాయకులు సోషియల్ మీడియాలు విషప్రచారాలు చేయడం సభబుకాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో బృహత్తరమైన కార్యక్రమం పెన్షన్ పథకం వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ అందించడానికి వెలుతున్న విషయం పోలీసుకు తెలిసి మేమువస్తామని చెప్పి ఎస్ఐ గంటల కొద్ది సంఘట స్థాలానికి రాకపోవడంతో ఎందుకు ఆలస్యం అయిందని ప్రశ్నించిందని. దీనికి వైసీపీ నాయకులు విషప్రచారాలు చేస్తున్నారని వారు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ చిన్న ఉద్యోగిని కూడా ఇబ్బందులు పెట్టలేదు. వైసీపీ ప్రభుత్వంలో కలెక్టర్‌ను కూడా గడగడలాడించారు. ఎంతో మంది ఉద్యోగులను ఏడిపించి ప్రాణాలు తీసిన వైనం వైసీపీదని వారు అన్నారు. గతంలో మీరు చేసిన అక్రమాలు కప్పుపచ్చుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం పై బురదజల్లడం మంచిది కాదన్నారు.

## యావత్ హిందూ ప్రపంచానికి రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలి



**పులివెందుల, జూలై 2, ప్రభాతవార్త ః**
యావత్ హిందూ సమాజానికి పార్లమెంట్ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని పులివెందులలోని హిందూ జేసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పాత మార్కెట్‌లోని ఆంజనేయస్వామి దేవస్థానం నుండి పూలంగళ్ల వరకు ర్యాలీగా పోయి రాహుల్‌గాంధీ ఫోటోను దగ్ధం చేశారు. హిందూ వ్యతిరేకి రాహుల్‌గాంధీ నినాదాలతో జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ అంటూ హిందూ జయంతి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. హిందువులను కించపరిచే విధంగా రాహుల్‌గాంధీ మాట్లాడడం సమంజసం కాదని, హిందూ జేసీ సభ్యులు పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సాక్షిగా హిందువులకు క్షమాపణలు చెప్పాలని, లేకపోతే కార్యాచరణ మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, వై.నవీన్, బీజేపీ నాయకుడు ఎం.మురళీకృష్ణ, హిందూ జేసీ నాయకులు సర్వేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, కృష్ణమూర్తి, సాగర్, బద్రినాథ్, బాబు, వేమారెడ్డి, వాసుదేవరెడ్డి, సునీల్‌కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌పై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 02, ప్రభాతవార్త:**
ప్రవీణ్‌పై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబు తెలిపారు. మంగళవారం వారు స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు, కోగటంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆయన బంధువర్గం ఏ పార్టీకి మద్దతుగా పనిచేశారో తెలపాలని, ఏ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారో అందరికి తెలుసన్నారు. టిడిపి గెలవడంతో ఏ ఎండకా గొడుగులా టిడిపిలో ఉన్నట్లు ఉనికిని కాపాడుకొనే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. టిడిపి బిసి నాయకులు నందం సుబ్బయ్య హత్య కేసులో అసలైన నిందితులను శిక్ష పడేలా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రవీణ్ విశయంలో త్వరలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, జనసేన నాయకులు జీలాని తదితరులు పాల్గొన్నారు.

